ఆదిలాబాద్ వార్త
అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,
గురువారం 4, మే 2023 8 పేజీలు

## ఆరోగ్య మహిళా కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలి


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు


*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

మహిళల ఆరోగ్యం సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య మహిళా కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో ప్రాథమిక కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

2 లో..

## రేషన్ డీలర్ పోస్టులు అమ్ముకున్నారు ?





- లక్ష నుంచి రెండు లక్షల వరకు వసూలు చేసినట్లు ఆరోపణలు
- డీలర్ల ఎంపికలో అక్రమాలపై స్పందించని ఉన్నతాధికారులు
- అందరికి వాటాలు అందాయనే ఆరోపణలకు చేకూరుతున్న బలం
- నిరసనలకు సిద్ధమౌతున్న బాధితులు
- మద్దతు తెలుపుతున్న ప్రజాసంఘాలు

2 లో..

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

జిల్లాలో రేషన్ డీలర్ల ఎంపికలో అవినీతి జరిగిందని బాధితులు ఆరోపిస్తుంటే అధికారులకు చీమ కుట్టినట్టైనా లేదు. దీంతో అవినీతి అడ్డుకునేవారు అక్రమాలకు సమాకరిస్తున్నారనే ఆరోపణలకు బలం చేకూరుతుంది. లక్షల జీతాలు తీసుకుంటుంన్న అధికారలు సైతం లంఆచలకు ఆశపడుతున్నారనే ప్రచారం జరుగుతుంది. రేషన్ షాపుల డీలర్‌ల ఎంపికలో అవినీతి జరిగిందని వస్తున్న ఆరోపణలపై ప్రభాత వార్త క్షేత్ర స్థాయిలో పరిశీలించింది. బాధితులను స్వయంగా కలిసి వివరాలు సేకరించడం జరిగింది.దీంతో అనేక విషయాలు బయటకు వచ్చాయి.

## దేశానికి... మీడియా సహకారం ఎంతో అవసరం

2 లో..

- హోం మంత్రి మహమ్మద్ ఆలీ
- హోంమంత్రి చేతుల మీదుగా మీడియా అవార్డు



*ఆదిలాబాద్,ప్రభాతవార్త:*

దేశానికి మీడియా ఎంతో అవసరమని మీడియా వృత్తి ఎంతో పవిత్రమైందని రాష్ట హోంమంత్రి మహ్మద్ అలీ అన్నారు. బుధవారం ప్రపంచ మీడియా దినోత్సవ పురస్కరించుకొని హెచ్‌వైబీఐజడ్ టీవీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా హోం మంత్రి మాట్లాడారు. తెలంగాణ రాష్ట ఉద్యమంలో మీడియా ఎంతో కృషి చేసిందన్నారు.

## 2వ విడత గొర్రెల పంపిణి నిర్వహణకు కార్యాచరణ రూపొందించాలి

2 లో..

... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు





*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త :*

గొర్రెల పెంపకం దారుల సంక్షేమ, ఆర్థిక అభ్యున్నతి కొరకు ప్రభుత్వం చేపట్టి 2వ విడత గొర్రెల పంపిణి కార్యక్రమ నిర్వహణ కొరకు కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశంతో కలిసి గొర్రెల పంపిణి కార్యక్రమం నిర్వహణపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## ఏడుగురు నిందితులపై పి.డి యాక్ట్

-వరుస నేరాలకు పాల్పడుతున్న నిందితులు -ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసిన కాపర్ కాయిల్స్ చోరీ



2 లో..

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

వరుస దొంగతనాలతో వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్ ధ్వంసం చేసి, అందులోనున్న కాపర్ కాయిల్స్ దొంగిలించడం వంటి నేరాలకు పాల్పడిన నిందితులపై రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి పీడీ యాక్ట్ ఉత్తర్వులను జారీ చేసారు.

## కోదండ రామాలయ పున: నిర్మాణానికి మంత్రి అల్లోల భూమిపూజ



2 లో..

- వేములవాడ రాజన్నను దర్శించుకున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

వేములవాడ నియోజకవర్గంలోని కోనరావు పేట మండలం నాగారాంలో రూ.36 లక్షల వ్యయంతో పున: నిర్మించనున్న కోదండ రామాలయ విగ్రహ ప్రతిష్టా, ప్రారంభోత్సవం కార్యక్రమంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, రాష్ట ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌లు పాల్గొన్నారు. అంతకుముందు ప్రముఖ శైవాలయం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. మంత్రి అల్లోల స్వామివారి ప్రత్యేక పూజలు చేశారు.

# రేషన్ డీలర్ పోస్టులు అమ్ముకున్నారు...?

**మొదటిపేజి తరువాయి :**(నేను అధికార పార్టీ నాయకుడినే డీలర్ పోస్ట్ ఖాళి అయితే నా భార్యను రాతపరీక్ష రాయించిన తక్కువగా మార్కులు వచ్చినా యాభై వేలు ఇస్తే పోస్ట్ ఖాయం అన్నారు. ఎస్సీ క్యాండిడేట్ కూడా పరీక్ష రాసింది. ఆమెకు మాకంటే ఎక్కువ మార్కులు వచ్చినా మాకే ఇస్తాం అన్నారు. ఎమ్మెల్యేకు దగ్గర మనిషని డబ్బులు ఇచ్చిన డబ్బులు తీసుకున్న ఆయన మరోకరు లక్షన్నర ఇవ్వడంతో రెండు నెలల తర్వాత నా పైసలు వాపస్ చేసిండు. డీలర్ వేరే వ్యక్తికి ఇచ్చారట దండేపల్లి మండలానికి చెందిన ఓ బాధితుడు)

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

**మొదటిపేజి తరువాయి**

**-డబ్బులకే ప్రాధాన్యత, రిజర్వేషన్ ఉన్న నన్ను పట్టించుకోని అధికారులు**

అధికార పార్టీలోని కొందరు, క్రింది స్థాయి నాయకులు రేషన్ డీలర్ల ఎంపికలో లాభియింగు చేస్తున్నట్లు పరిశీలనలో పలువురు ఆరోపించారు. డీలర్గా ఎంపిక అవడం కోసం ఒక్కొక్కరి వద్ద నుండి రెండు లక్షల వరకు వసూలు చేసనట్లు పేర్కొన్నారు. అయితే ఒకరికి తెలియకుండా మరొకరి దగ్గర తమకే డీలర్షిప్ ఇప్పిస్తామంటూ కొందరు నాయకులు లాభియింగ్ చేసి ఎక్కువ డబ్బులు ఇచ్చిన వారినే డీలర్ ఎంపికలో ప్రాధాన్యత ఇచ్చారట. అయితే రేషన్ డీలర్ల ఎంపికలో కీలకమైన రాత పరీక్ష నామ మాత్రమైనని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. స్థానిక ఎమ్మెల్యే లేదా అధికార పార్టీ నాయకుల అండదండలు కలిగి వారికి, లేదా డబ్బులు లంచంగా ఇచ్చుకునే వారికి రేషన్ డీలరుగా ఎంపిక చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఎస్సీ వర్గాలకు రిజర్వేషన్ కల్పించేందుకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వలేదని పలువురు పేర్కొంటున్నారు.

**-నిరసనలకు సిద్దమౌతున్న బాధితులు...**

డీలర్ల ఎంపికకు సంబంధించిన లిస్ట్ అధికారికంగా విడుదల అయ్యాక నిరసనలు చేపట్టాలని బాధితులు సిద్దం అవుతున్నారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా డీలర్ పోస్టులకు పరీక్షలు రాసిన వారంతా ఏకమైతున్నారని సమాచారం. డీలర్ల ఎంపికలో పాటించిన మార్గదర్శకాలు బహిర్గతం చేయాలని పలువురు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలు బయటకు తీయాలని పలువురు పేర్కొంటున్నారు. అవినీతిని ప్రశ్నించుకుంటే మరన్ని తప్పులు జరుగుతాయని, అధికారులు, నాయకులు ఇష్టారాజ్యాంగా వ్యవహారిస్తారని, అందుకోసమైనా ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించుకున్నారని సమాచారం చూడాలి మరి ఏం జరుగుతుందో...

**1. దుర్గం వినోద, గ్రామం ద్వారక**



నేను డిగ్రీ పూర్తి చేశాను. రేషన్ డీలరన కోసం పరీక్ష రాసాను అందరి కంటే నాకే ఎక్కువ మార్కులు వచ్చాయి. ఎస్సీ వర్గానికి చెందిన అమ్మా యిని, నాకే వస్తుంది అని ఆశపడ్డాను కానీ నాకన్నా తక్కువ మార్కులు ఉన్నవారికి డబ్బుకు అమ్ముకున్నారని ఆరోపణలు ఉన్నాయి. నాకు డబ్బులు పెట్టే స్తోమత లేదు. అలాంటప్పుడు పరీక్ష పెట్టాల్సి న అవసరం లేదు. ఇంటర్వ్యూకు పిలవాల్సి న అవసరం లేదు కదా !డీలర్ను ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారో మాకు తెలపాలి. నేను ఈ విషయంలో మానసిక క్షోభకు గురవుతున్నాను.

**2. కమ్మల రజిత, భర్త: బుచ్చన్న గ్రామం: ద్వారక**



నేను టిఆర్ఎస్ లీడర్ని నా భార్య రేషన్ డీలర్ కోసం పరీక్ష రాసింది. 41 మార్కులు సాధించింది. ఎమ్మెల్యేకు దగ్గర మనిషని, డీలర్ ఇప్పిస్తానంటే 50వేల రూపా యలు కూడా ఇవ్వడం జరిగింది. కానీ మా కంటే ఎక్కువ డబ్బులు ఇచ్చిన వారికి, తక్కువ మార్కులు వచ్చిన వారికి డీలర్షిప్ ఇచ్చారు. అధికారులు, ఎమ్మెల్యే కూడా ఎక్కువ మార్కులు వచ్చిన వారికి వస్తుందని చెప్పడం జరిగింది. కానీ చివరకు నా డబ్బులు నాకు ఇచ్చేసి ఎక్కువ డబ్బులు ఇచ్చిన వారికి మాత్రమే రేషన్ డీలర్షిప్ ఇచ్చారని తెలిసింది. దీనిపై విచారణ జరిపించాలని కలెక్టర్ను కోరుతున్నాను.



**3. గాజుల కోటేష్, గ్రామం: పెద్ద పేట్**

నా భార్య సరస్వతి రేషన్ డీలర్ పరీక్ష రాసి, ఇంటర్వ్యూ కూడా అటెండ్ అయింది. ఆమె కంటే తక్కువ మార్కులు వచ్చిన వారికి డబ్బులు తీసుకుని డీలర్షిప్ ఇచ్చారని తెలిసింది. కింది స్థాయి నాయకులు కుమ్మక్కై ఈ విధంగా చేశారని ఆరోపణలు ఉన్నాయి. దీనిపై విచారణ జరిపించి , మాకు తగిన న్యాయం చేయాలని కోరుతున్నాను.

**4. పెంట శ్రీకాంత్, గ్రామం: పెద్దపేట్**



నేను నిరుద్యోగిని రేషన్ డీలర్షిప్ కోసం పరీక్ష రాశాను ఇంట ర్వ్యూ కూడా అటెండ్ అయ్యాను అది నాకు వస్తుందని ఆశపడ్డాను కానీ, కింది స్థాయి నాయకులు కుమ్మ క్కై అధికారులను, ప్రలోభ పెట్టి డీలర్షిప్లను డబ్బుకు అమ్ముకున్నారనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. నాకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేను, అధికారులను కోరుతున్నాను.

## ఆరోగ్య మహిళా కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలి

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళ ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఆరోగ్యానికి మహిళ కేంద్రాలను ఏర్పాటు చేసిన నిర్వహించడం జరుగుతుందని, ఈ క్రమంలో గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. స్కానింగ్ యంత్రాలు సక్రమంగా నిర్వహించాలని, ఇద్దరు వైద్యుల నియామకాన్ని చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని, రక్తహీనత కేసుల వివరాలు,



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న ఖాళీల వివరాలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. హై రిస్క్ గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రథమ, ద్వితీయ ట్రై మిస్టర్ కార్యక్రమాలు చేపట్టాలని, అవసరమైన వారికి మందులు పంపిణి చేయాలని తెలిపారు. ప్రతీనెల గర్భిణిలను, సమయానుసారంగా ప్రసవాల సంఖ్య పెరిగే విధంగా ప్రజలకు అవగాహన కల్పిం చాలని తెలిపారు. వేసవికాలం దృష్ట్యా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామా లలో జ్వరం, వడదెబ్బలపై ప్రతీ రోజు పర్యటించి అవసరమైన చికిత్స లు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామకృష్ణ, ఉప వైద్యాధికారులు సుధాకర్ నాయక్, సునిల్రావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడుగురు నిందితులపై పి.డి యాక్ట్

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల పరిధిలో వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం చేసి, అందులోనున్న కాపర్ కాయిల్స్ దొంగి లించడం వంటి నేరాలకు పాల్పడిన ఏడుగురు నిందితులపై పోలీస్ కమిషనర్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కరీంనగర్ జిల్లా కారాగారంలో అందజేశారు. అనంతరం నిందితులను చర్లపల్లి కారాగానికి తరలించారు.

**--నిందితుల వివరాలు...**

**1. మద్దిపల్లి సాయి తేజ ఇందరాం గ్రామం**
**2.ధోని పెల్లి సురేష్, ఇందారం గ్రామం**
**3. మినుగు మల్లేష్, ఇందారం గ్రామం**



**4. రేగుంట వర్ధన్, ఇందారం గ్రామం**
**5. చిప్పకుర్తి రాకేషన, ఇందారం గ్రామం**
**6.పులి భరద్వాజ్, ఇందారం గ్రామం**
**7. మీనుగు బాణేష్, ఇందారం గ్రామం**

వీరంతా మంచిర్యాల జిల్లాకు చెందిన వారు

పీడీ యాక్ట్ అందుకున్న నిందితుల పైగతంలో మొత్తం 41 కేసులు నమోదు చేయడం జరిగింది. అట్టి కేసులలో మంథని పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వారిపై పీడీ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయబడుతాయని రామగుండం పోలీస్ కమీషనర్ హెచ్చరించారు.

### 2వ విడత గొర్రెల పంపిణి కార్యక్రమం

## నిర్వహణకు కార్యాచరణ రూపొందించాలి

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త :*



**మొదటిపేజి తరువాయి** :ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ విడత గొర్రెల పంపిణి కార్యక్రమంలో గొర్రెల కొనుగోలు, సేకరణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లాకు కేటాయించిన 1588 యూనిట్ల లక్ష్యానికి అనుగుణంగా గొర్రెలను సేకరించేందు జిల్లా స్థాయి అధికారులను నియమించడం జరిగిందని, లబ్దిదారులు కూడా అధికారులతో వెళ్లి తానే స్వయంగా ఎంపిక చేసుకున్న తర్వాత యూనిట్ల గొర్రెలను వారి ప్రాంతాలకు చేర్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లాకు మహారాష్ట్రలోని చంద్రాపూర్, ఆంధ్రప్రదేశ్లోని కృష్ణ జిల్లాల నుండి గొర్రెలను సేకరించేందుకు మార్గదర్శకాలు ఉన్నందున అధికారులు ఎలాంటి లోటుపాట్లు లేకుండా జిల్లాలోని మండలాలకు వాహనాలలో తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని, మధ్య దళారీ వ్యవస్థ ఉండకూడదని, రాష్ట్ర స్థాయిలో అధికారుల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. అధికారులకు కేటాయించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో నిర్వహించాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. అనంతరం ఉద్యానవ శాఖ మొక్కలను నాటించే కార్యక్రమం వేగవంతం చేయాలని జిల్లా గ్రామీణ అభివీద్ధి అధికారి సురేందర్, ఆసిఫాబాద్ గ్రామ పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామాలయ పున: నిర్మాణానికి మంత్రి అల్లోల భూమిపూజ

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



**మొదటిపేజి తరువాయి :** మంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మంత్రి వెంట ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్, దేవాదాయశాఖ కమీషనర్ అనిల్ కుమార్, తదితరులు ఉన్నారు. అనంతరం మంత్రి ఇంద్రకరణ్రెడ్డి మాట్లాడుతూ వీటిడిఎ ఆధ్వర్యంలో పేదల దేవుడు వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, భక్తుల మెరుగైన వసతుల కల్పనకు కృషి చేస్తామని వెల్లడించారు. ఇప్పటికే రూ.100 కోట్లు వెచ్చించి భూసేకరణ, ఇతరత్రా అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాలకు పాలకమండలి నియమించామని తెలిపారు. భగవంతుని ఆశీస్సుల వల్ల సకాలంలో సంవృద్ధిగా వానలు కురుస్తున్నాయని, పంటలు పుష్కలంగా పండు తున్నాయని తెలిపారు. సీఎం కేసీఆర్కృషితో సాగునీటి కష్టాలుతీరాయని, రైతులకు ఎంతో మేలు జరిగిందని చెప్పారు.

## దేశానికి మీడియా సహకారం ఎంతో అవసరం

*ఆదిలాబాద్,ప్రభాతవార్త:*




**మొదటిపేజి తరువాయి :**అనంతరం పలువురు రిపోర్టర్లను అవార్డులతో సన్మానించారు. అంతేకాకుండా పాత్రికేయుల పిల్లలు చదువులో ప్రతిభ కనబర్చిన రాష్ట్ర వ్యాప్తంగా పది మంది విద్యార్థులకు అవార్డులతో పాటు ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఆదిలాబాద్ తలమడుగు మండలానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు నీలగిరి కూతురు సాయిప్రియ ఈ అవార్డు ఎంపిక అవ్వడం పట్ల పలువురు అభినందించారు. ఈకార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, మీడియా సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మల్ వార్త



# జాన్సన్ నాయక్‌కు పెరుగుతున్న ప్రజాధరణ

**- పెంబి మండలంలో పర్యటన**
**- కార్యకర్తల్లో ఉత్సాహం.. అసంతృప్తులకు భరోసా**
**- జాన్సన్ నాయక్‌కు ఆత్మీయ సత్కారాలు**

<u>పెంబి, ప్రభాతవార్త :</u>





రాష్ట్ర మంత్రి కేటీఆర్ మిత్రుడు నిర్మల్ జిల్లా ఖానాపూర్ ఎమ్మెల్యే టికెట్ రేసులో ఉన్న భుక్య జాన్సన్ నాయక్ రోజు రోజుకు ప్రజలతో మమేకమై నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పర్యటిస్తూ ప్రజాధరణనఉ మెండుగా సంపదించుకఉంటున్నారు. నియోజకవర్గంలో ముమ్మరంగా పర్యటిస్తూ నిత్యం ప్రజల కష్టసుఖాలను వారి జీవన విధానాలను ఆరా తీస్తున్నారు. అయితే నియోజకవర్గంలో ఇప్పటికే తన కార్యాచరణ మొదలు పెట్టినట్లు ప్రస్తుత పరిస్థితులు చెప్పకనే చెప్తున్నాయి. మంగళవారం నియోజకవర్గంలోని పెంబి మండలంలో పర్యటించిన జాన్సన్ నాయక్‌కు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు.

### పరామర్శించి.. సాయం అందించి..

మండలంలోని నాగాపూర్ గ్రామంలో పర్యటించిన జాన్సన్‌కు గ్రామస్థులు నూతన ఉత్సాహంతో సత్కరించారు. అదే గ్రామంలో ఇటీవల మరణించిన పోతరాజు భీమయ్య కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయంను కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం మందపెల్లి, పెంబి గ్రామాలలో పర్యటించి పార్టీ కార్యకర్తలతో మాట్లాడారు. చాలా కాలంగా పార్టీకి దూరంగా ఉండి ఇతర పార్టీలలోకి పోకుండా ఉన్న నాయకఉలతో సమావేశం అయి వారికి అన్నివేళలా నేను అండగా ఉంటాను అనే భరోసాను కల్పించారు. అందరికి ఆధరణ, ప్రోత్సాహం, తనపై ఉండాలని కోరారు. మండలంలోని మారుమూల ప్రాంతం ఆదివాసి గిరిజన గూడెం అయిన గుమ్మెన రోడ్డులో కాలినడకన పర్యటించి ఆదివాసి గిరిజన ప్రాంతాల్లో సరైన వసతులు రోడ్లు, కరెంటు సరఫరా లేవని గ్రామస్థులు వారి దృష్టికి తీసుకువచ్చారు. తమకు అన్నిరకాల సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. అయితే అధిష్టానం టికెట్ ఖరారు చేస్తే ఉత్సాహంతో విజయం సాధిస్తానని ధీమాను వ్యక్తం చేస్తున్నారు. జాన్సన్ నాయక్ సారథ్యంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని విజయానికి కష్టపడి పనిచేస్తామని పలువురు అంటున్నారు.

# నిర్మల్ కలెక్టరేట్ ఎదుట ఐకేపీ వీవోఏల ధర్నా

**- అడిషనల్ కలెక్టర్‌కు ఐకేపీ వీవోఏల వినతి**

<u>నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :</u>





నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం గేటు ముందర ఐకేపీ వీవోఏలు తమ సమస్యలు పరిష్కరించాలని ఐఐటియు ఆధ్వర్యంలో బుధవారం రోజు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌక్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ, నిరసన చేపట్టారు. కలెక్టరేట్ ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఐకేపీ వీవోఏల సభ్యులు మాట్లాడుతూ గత ఇరవై ఏళ్ల నుంచి చాలీచాలనీ జీతాలతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నామని అన్నారు. తమకు ఉద్యోగ భద్రత లేదని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలన్నారు. అలాగే ఆరోగ్యభీమా, గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. అర్హులైన వారిని సీసీలుగా పదోన్నతి కల్పించాలన్నారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ రాంబాబుకు ఐకేపీ వీవోఏలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 15 రోజులుగా ఐకేపీ వీవోఏలు సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీవోఏలు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజకీయ చిత్రాన్ని మార్చే సభ తెలంగాణ భరోసా సభ

**- నిర్మల్ జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్**

<u>సారంగాపూర్, ప్రభాతవార్త :</u>

తెలంగాణ భరోసా సభ సరూర్ నగర్‌లో ఉన్నదని, నిర్మల్ జిల్లా సారంగాపూర్‌లో జరిగిన మీడియాతో నిర్మల్ జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు, ప్రజాస్వామ్యవాదులు, అంబేద్కర్ యువజన సంఘం, బహుజనులు అన్ని సంఘాలు అందరినీ అధిక సంఖ్యలో వేలాదిగా తరలించి రావాలని ఆయన పిలుపునిచ్చారు. మే 7న జరుగబోయే భరోసా సభ తెలంగాణ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చబోయే సభగా ఉండి, చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉందని, నేటికి రాజ్య అధికారంల లేకనే బహుజనుల స్థితి,గతి మారడం లేదని, అధికారం కోసం పాటుపడాలని, దగాపడ్డ తెలంగాణను ఉద్దేశించి ప్రసంగించబోతున్న బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు, బావి భారత ప్రధాని బెహన్ కుమారి మాయావతి సందేశాన్ని యావత్ తెలంగాణ సమాజానికి చేరవేయాల్సిన బాధ్యత బహుజన నాయకుల మీద ఉందని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల కన్వీనర్ జల్ల రాములు, పిల్లి నాగయ్య, మల్లేల భూమన్న, అడెల్లు, రాజేష్‌లు పాల్గొన్నారు.

# విజయ్ పహిల్వాన్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

<u>రెబ్బెన, ప్రభాతవార్త :</u>

మండలంలోని జక్కులపల్లి గ్రామ పంచాయతీలో విజయ్ పహిల్వాన్ స్మారకు క్రికెట్ టోర్నమెంట్‌ను ఎంపిటిసి దుర్గం రాము, ఉప సర్పంచ్ కుందేటి స్వప్న తిరుపతి, మాజీ సర్పంచ్ మేడి భీమేష్ బుధవారం ప్రారంభించారు. బాల్యమిత్రుడు స్వర్గీయ మేడి విజయ్ స్మారకార్థంగా ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో గెలుపొందిన జట్టుకు ప్రథమ బహుమతి రూ. 20,016, ద్వితీయ బహుమతి రూ. 10,016 అందించడం జరుగుతుందని ఆర్గనైజర్ తెలిపారు. క్రీడల వల్ల శారీరక వ్యాయామంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి డాక్టర్ దాగం బుచ్చయ్య, రేషన్ డీలర్ కొండగుర్ల సుభాష్, పీఈటి అల్లూరి శ్రీకాంత్, క్రీడాకారులు పాల్గొన్నారు.



# ఆంధ్రాలోని భీమవరం, రాజోలు బస్సు ప్రారంభం

<u>నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :</u>



ఆంధ్రప్రదేశ్‌లో గల ఈస్ట్ గోదావరి జిల్లా మీవరం, రాజోలుకు డిపో మేనేజర్ ఎన్.సాయన్న సూపర్ లగ్జరీ బస్సు ప్రారంభించారు. ఈ బస్సు ప్రతీరోజు మధ్యాహ్నం 12.30 గంటలకు నిర్మల్ నుంచి బయలుదేరి హైదరాబాద్, విజయవాడ, గుడివాడ, భీమవరం, పాలకొల్లు ద్వారా ఉదయం 5 గంటలకు రాజోలుకు చేరుకుంటుంది. అదేరోజు సాయంత్రం 7 గంటలకు రాజోలు నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10.35 నిమిషాలకు నిర్మల్ చేరుకుంటుందని తెలిపారు. రెండు రాష్ట్రాల ప్రయాణీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ మేనేజరు ఐ.రాజశేఖర్, శ్రీకాంత్, విజిలెన్స్, హెడ్‌గార్డ్, ప్రభుదాస్, రిజర్వేషన్, ఇంచార్జి టివి రమణ, డ్రైవర్లు, ఎం.డి ఖాన్, అజ్గర్ పాల్గొన్నారు.

# లింబ మహారాజ్ కుమారుడి వివాహంలో పాల్గొన్న ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

<u>నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :</u>



కైలాశ్ టెక్డీ శ్రీ లింబా మహారాజ్ కుమారుడి వివాహ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేతల ఏలేటి మహేశ్వర్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన వధూవరులు కలకాలం సంతోషంగా జీవించాలని వారికి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహేశ్వర్‌రెడ్డి నిర్మల్ నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# మానవహక్కుల కమీషన్ కౌన్సిల్ జిల్లా చైర్మెన్‌గా విఠల్‌కాంబ్లే

<u>ముధోల్, ప్రభాతవార్త :</u>



సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ మానవ హక్కుల కమీషన్ కౌన్సిల్ చైర్మెన్‌గా ముధోల్ మండలంలోని బోరిగాం గ్రామానికి చెందిన విఠల్ కాంబ్లే నియమించారు. మానవ హక్కుల జాతీయ చైర్మెన్ కొప్పుల విజయ్‌కుమార్ ఇటీవల ఉత్తర్వులను జారీచేశారు. ఈ సందర్భంగా విఠల్‌ను బోరిగాం గ్రామస్థులు సన్మానించి జ్ఞాపికను అందజేశారు. తనపై నమ్మకంతో అవకాశం కల్పించిన డా.కొప్పుల విజయ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన రాజ్యాంగ ఫలాలను అందరికి అందేలా కృషి చేస్తానని తెలిపారు.

# ఎన్నికల హామీలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**-ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లింగం రవి**
**-భగత్‌సింగ్ జాతీయ ఉపాధి హామీ పథకం అమలు పరచాలి**

నస్పూర్, ప్రభాతవార్త

ఎన్నికల హామీలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని, తక్షణమే ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగులను ఆదుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లింగం రవి అన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నస్పూర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిమ్మత్‌నగర్‌లో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లింగం రవి, కృష్ణకాలనీలో ఎఐవైఎఫ్ నస్పూర్ మండల అధ్యక్షులు ఎస్‌కె అక్బర్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లింగం రవి మాట్లాడుతూ 1959 మే 3న కాన్పూర్‌లో ఆవిర్భవించిన అఖిల భారత యువజన సామఖ్య యువత హక్కుల కోసం



అలుపెరుటని పోరాటాలు చేస్తూ, 18సంవత్సరాల వయసు నిండిన వారందరికి ఓటు హక్కు కల్పించాలని ఆనాడు పోరాడి ఆ హక్కును సాధించుకున్నట్లు తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాలని, భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని, మతోన్మాదానికి కాషాయ భావజాలానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల అమలు కోసం అఖిల భారత యువజన సమాఖ్య యువత కోసం పోరాటం చేస్తుందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిజేపి ఇప్పటికి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన టిఎస్పిఎస్సి పరీక్షల ఒక్క లీకేజిలతో నిరుద్యోగల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి వాగ్దానాలు నెరవేర్చకుండా నిరుద్యోగలు జీవితాన్ని చిన్నా భిన్నం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి లక్ష్మణ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు, నాయకులు మాసం నవాన్ కుమార్, నర్సింగ్, జోగుల అజయ్, గాదాసు రాజు, అంజయ్య, కె.శ్రీనివాస్, పూజారి రామన్న, జోగుల అంజనేయులు, దాసరి రాజేశం, మోగురం రాకేషన, కారుకూరి హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హాయంలోనే అభివృద్ధి

**-డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ**

దండేపల్లి, ప్రభాతవార్త



కాంగ్రెస్ హాయంలోనే అభివృద్ధి సాధ్యమని మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని నాగసముద్రం గ్రామంలో బుధవారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ కొక్కిరాల రఘుపతి రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు అందిస్తున్న సేవా కార్యక్రమాలను, కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కార దిశగా పాదయాత్ర ముందుకెళుతుందన్నారు. అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అధికారంలోకి వస్తేనే సంక్షేమ పలాలు ప్రతి ఒక్కరికి అందుతాయని వివరించారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి వారి తోటి మాట్లాడగా ప్రస్తుత ప్రభుత్వం ఉపాధి హామీ వేతనాలు ఇవ్వడం లేదని కూలీలు తెలిపారు. కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందించి ఉపాధి హామీ పథకం ద్వారా వంద రోజుల పని కల్పిస్తూ ఉపాధి కల్పన చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని ఈ మేరకు ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి గడ్డం నాగరాణి త్రిమూర్తి, స్థానిక సర్పంచ్ అనవేని ప్రేమల తిరుపతి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల దుర్గ ప్రసాద్, స్థానిక ఉపసర్పంచ్ దేవ లక్ష్మణ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పెంట రజిత,మహిళా నాయకురాలు అక్కల శకుంతల, పద్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వేసవిలో తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన

నస్పూర్, ప్రభాతవార్త



శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే న్యూటెక్ గనిపై బుధవారం ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా ఆరోగ్యాధికారి డాక్టర్ లోక్‌నాథ్ రెడ్డి వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎండలో పని చేసే ఉద్యోగులు వడదెబ్బకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వడదెబ్బకు గురైన వ్యక్తి స్పృహలో ఉంటే గాలి వచ్చే నీడ ప్రదేశానికి తీసుకెళ్లి తాగేందుకు నీటిని అందించాలన్నారు. స్పృహలో కోల్పోతే తాగునీరు ఇవ్వకుండా వైద్యుని వద్దకు తీసుకెళ్లాలన్నారు. శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలని తెలిపారు. ఎక్కువ నీటిని, నిమ్మ, పండ్ల రసాలను తాగాలన్నారు. వేసవిలో వచ్చే చెమటతో ఎక్కువగా చర్మ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, ఆహార అలవాట్లతో మార్పులు చేసుకొని మద్యం, వేపుడు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఉదయం సాయంత్రం వేళ్లలో మాత్రమే బయట పనులకు వెళ్లేందుకు ప్రణాళికలు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గని ఎస్ఓఎం ఇ.స్వామిరాజు, రక్షణాధికారి కొట్టె రమేష్, సంక్షేమాధికారి పాల్ సృజన్, ఫిటి ఇంజనీర్ రాజగోపాలచారి, ఇంజనీర్ కృష్ణా, సర్వే అధికారి పిచ్చేశ్వర్ రావు, వెంటిలేషన్ అధికారి శంకర్, ఫిట్ కార్యదర్శి ఎం.జంపయ్య, ఏరియా చర్చల ప్రతినిధి బుస్స రమేష్, అండర్ మేనేజర్ మిట్టపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం నీడగా రహదారి

**-కనీస హెచ్చరిక లేని సూచిక బోర్డ్**

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త

క్యాతనపల్లి మున్సిపల్ పిరధిలోని ఆర్ఓబి నిర్మాణం రోజు రోజుకి అధ్వానంగా తయారయింది. వర్షం వస్తే ఆ రోడ్డులో వెళ్లాలంటే ఇక అంతే సంగతులు, కొన్ని సంవత్సరాల పాటుగా ఇదే పరిస్థితి వాహన దారులను ఇబ్బందులకు గురిచేస్తుంది, నిత్యం జిల్లాకు వేల సంఖ్యలో ఇక్కడి జనం చదువుకోడానికి, ఉపాధికి, అవసరాలకి, హాస్పిటల్‌కు వెళ్తూ వస్తారు. ఆర్ఓబి పనులు నడుస్తుండడంతో తాత్కలికంగా ఏర్పాటు చేసిన రోడ్డు ప్రక్కన పెద్ద ఎత్తున కందకం తీశారు. భారీ వాహానలు వస్తే ప్రమాదం జరగకముందే ఇక్కడ కనీసం హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేయలేదు. వాహనదారులు ఆ రోడ్డు నిర్మాణం ఎప్పుడు అవుతుందా అని తలలు పట్టుకుంటున్నారు. కనీస హెచ్చరిక సూచిక బోర్డు లేని వైనం, వరుస కథనాలు వస్తున్న మేలుకొని కాంట్రాక్ట్ నిర్లక్ష్యమేనని నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్ట్ వ్యవహరిస్తున్నారని ప్రమాద జరిగి తేగాని స్పందించరా అని వాహనదారులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజానికం వాపోతూన్నారు.





# మంచిర్యాల వార్త

## మమత, వనితా వాక్కు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విలేకరులకు సన్మానం

నస్పూర్, ప్రభాతవార్త



ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల పట్టణంలోని సెవెన్ హిల్స్ హైస్కూల్‌లో మహిళ తరంగిణి, వనితా వాక్కు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలోని పలువురు విలేకరులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మమత ట్రెజరర్ జ్యోత్స్న చంద్రదత్, వనిత వాక్కు ఫౌండర్ అడ్వకేట్ రంగు వేణుకుమార్‌లు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వాకి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో విలేకరుల పాత్ర కీలకమైనదని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు సమాజంలో జరుగుతున్న ఆన్యాయాలు, అక్రామలు, ఆఘాయిత్యాలు వెలుగులోకి తీసుకొచ్చి బాధితులకు న్యాయం జరిగేలా చూడటం స్వచ్ఛంద సంస్థలు చేసే సమాజహిత కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, వారికి అవగాహన కల్పించడంలో మీడియా ప్రముఖ పాత్ర పోషిస్తూ ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలుస్తుందని అన్నారు. పత్రికా ప్రాముఖ్యత పై అవగాహన పెంచడం, హక్కులను గౌరవించడం, విలేకరుల స్వేచ్ఛ పై జరుగుతున్న దాడుల నుండి రక్షించడానికి, వృత్తిలో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టులకు నివాళులు అర్పించడానికి ప్రతి సంవత్సరం మే 3న ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవాన్ని జరుపుకోవాలని 1993 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మహిళా తరంగిణి, వనిత వాక్కు సభ్యులు జ్యోత్స్న, చంద్రదత్, పద్మ రెడ్డి, శ్రీదేవి, కవిత, సునీత, చందన, శైలజ,పద్మ, భవాని, సుజాత, విలేకరులు డేగ సత్యం, చౌదరి సురేష్, బన్న ఉపేందర్, క్యాతం రాజేష్, కొండ శ్రీనివాస్, రాజ్ కుమార్, కిరణ్ కుమార్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే మారుమూల గ్రామాలకు మహార్ధశ

**-ఎమ్మెల్యే దివాకర్ రావు**

దండేపల్లి, ప్రభాతవార్త



బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే మారుమూల గ్రామాలకు మహార్ధశ అని మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. మండలంలోని పాత మామిడిపల్లి గ్రామం నుండి కంచరబాయి వరకు ఒక కోటి ఎనభై మూడు లక్షల రూపాయల ఎస్డీఎస్డీఎఫ్ నిధులతో వేసే బీటి రోడ్డు పనులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ మారుమూల గిరిజన గ్రామలకు రోడ్డు మార్గంతో పాటు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా కో ఆర్డినేటర్ మోటపలుకుల గురవయ్య, ఎంపిటిసి ఎల్తపు శిరీష సుభాష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చుంచు శ్రీనివాస్, నాయకులు నలిమెల మహేష్, కోమటిపల్లి యుగేందర్, పత్తిపాక సంతోష్, గొల్లపల్లి అజయ్, ఎలుగూరి వేణు, నలిమెల సుధీర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# డ్రైనేజి పనులకు భూమిపూజ చేసిన మున్సిపల్ చైర్మన్

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :





కాగజ్‌నగర్ పట్టణంలోని వార్డు నెంబర్ 10లో డ్రైనేజి పనులను మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్ మున్సిపల్ వైస్ చైర్మన్ గిరీష్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వార్డులో డ్రైనేజి సమస్యలు ఉన్నాయని కౌన్సిలర్ వనమాల విజయ రాము తన దృష్టికి తీసుకురాగా పరిశీలించడం జరిగిందని వార్డు నెం. 9,10,11 కాలనీ చిలుకరామ స్వామి ఇంటి వరకు నీటి ప్రవాహం కారణంగా తీవ్ర ఇబ్బందులు కాలనీవాసులు పడుతున్నారని దీనిని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ అధికారులు శాశ్వత డ్రైనేజి నిర్మాణం కోసం సర్వే చేపట్టడం జరిగిందని ఇందులో భాగంగా పట్టణ ప్రగతి నిధుల నుండి వార్డు నెం. 10లో సతీష్ కిరాణం నుండి తిరుపతి కిరాణం వరకు సుమారు 300 మీటర్ల డ్రైనేజి పనులకు భూమిపూజ చేశామని తెలిపారు. అన్ని వార్డుల్లో మౌళిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎస్.అంజయ్య, డీఈ రమాదేవి, 9వ వార్డు కౌన్సిలర్ మినాజ్, మున్సిపల్ మేనేజర్ క్రాంతి, మున్సిపల్ అధికారి బంగారు శ్రీను, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, నారాయణ, శంకర్, బాపు, రాజారాం, సతీష్,సత్యనారాయణ, షౌకత్, రాజన్న, రవికుమార్, సిబ్బంది, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ డబ్బుల కోసం ఎదురుచూపులు

కెరమెరి ,ప్రభాతవార్త :

కెరమెరి మండలంలోని సుల్తానుగూడా గ్రామంలో కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ డబ్బులు సంవత్సం దాటినా అందక పోవడంతో లబ్దిదారులు పడే ఆవేదనలు మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ సుజాయిత్ ఖాన్‌తో చెప్పడం జరిగింది. మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకం వల్ల ఎన్నో పేద మధ్య తరగతి కుటుంబాలు లబ్ది పొందుతున్నాయని కానీ పెళ్లి జరిగి సంవత్సరం దాటినా పెళ్లి డబ్బులు రాకపోవడంతో వడ్డీ మీద తీసుకొచ్చి డబ్బులకు వడ్డీ కట్టక సతమతమవుతున్నారని వారి బాధను ప్రభుత్వం మానవ దృక్పథంలో ఆలోచించి కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని మానవ హక్కుల వేదిక నుండి డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు ఆనందకర్ లక్ష్మి, రేఖ,ఫర్జాన, రాధ,రాతోడ్ సంజీవ్, తిరుపతి పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులు భద్రతలు పాటించాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



విద్యుత్ వినియోగదారులు భద్రతలు పాటిస్తే ప్రమాదాలను నివారించ వచ్చునని ఆసిఫాబాద్ టౌనన సబ్ డివిజన్ ఇంనీర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆసిఫాబాద్ సెక్షన్ కార్యాలయంలో భద్రతా వారోత్స వాల సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 1 నుండి 7వ తేదీ వరకు సబ్ డివిజన్ వ్యాప్తంగా భద్రతా వారోత్స వాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్మికులు భద్రతా సూత్రాలు పాటిస్తూ పని చేయాలని, పని చేసే స్థలాల్లో ఎర్త్ రాడ్‌లు తప్పనిసరిగా వాడాలన్నారు. వినియోగదారులు కరెంటు వైర్లు తెగిపడినపుడు సంబంధిత సిబ్బందికి తెలియ జేయాలన్నారు. దండాల మీద బట్టలు ఆరవేస్తున్నప్పుడు ఆ దండాలు కరెంటుకు సంబంధించిన వైర్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ఇంజనీర్ ఫెరోజ్‌ఖాన్, సబ్ ఇంజనీర్ శేఖర్, లైన్ ఇన్స్పెక్టర్ సన్మాన్‌రావు, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

# వీవోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి

**-సీఐటీయు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎదుట ధర్నా**

**-కలెక్టరేట్ ధర్నాకు మద్దతు తెలిపిన రామిండ్ల రాధిక కాంగ్రెస్ నాయకురాలు**

మంచిర్యాల, ప్రభాతవార్త

తెలంగాణ ఐకేపి వీవోఏ ఉద్యోగుల సంఘం (సిఐటియూ) ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంచిర్యాల ఐబీ చౌరస్తా నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ ఐకేపి వీవోఏ జిల్లా గౌరవ అధ్యక్షులు(సీఐటియూ) మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వస్తే మా బ్రతుకులు బాగుపడుతాయి. అని అనుకుంటే గ్రేడింగ్ విధానంతో పని భారం మోపుతూ ఇబ్బందులకు గురిచేస్తుంది. ఈ రోజు గ్రామాల్లో పని చేసే వీవోఏలు అందరు నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసి మైనార్టీ కుటుంబాలకు చెందిన వారే ఉన్నారు. అందులో మహిళలే ఎక్కువ మంది ఉన్నారు. కుంటాల కుమార్, దుర్గం రాములు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధికి తోడ్పాడే వీవోఏల పట్ల ప్రభుత్వ విధానాలు విడనాడాలి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వావోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి. అబ్బోజు రమణ సీఐటీయు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఎమ్మెల్యేలకు, మంత్రులకు జీతాలు పెంచిన ప్రభుత్వం వీవోఏలకు జీతాలు పెంచకపోవడం చాలా దారుణం, నిరుపేదలైన వివోఏలకు డబుల్ బెడ్ రూం ఇండ్ల స్థలాలు ఇవ్వాలి. జీతంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలి. మద్దతుగా రామిండ్ల రాధిక కాంగ్రెస్ నాయకురాలు మట్లాడుతూ రాష్ట్రంలో వీవోఏల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి, వారికి కనీస వేతనం 26వేలు చెల్లించాలి. లేకుంటే వారికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు తోడుగా ఉంటుంది. లింగంపల్లి వెంకటేష్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ అర్హులైన వీవోఏలను



సీసీలుగా ప్రమోట్ చేయాలని తదితర సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం సమ్మె విరామింప చేయాలని లేని యెడల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం ఈ పోరాటం ద్వారా చెప్తామని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పొట్ట పోషం, జిల్లా కోశాధికారి. జిల్లా ఉపాధ్యక్షులు రమాదేవి, రజిత, బుట్ల అనిత, జిల్లా సహాయ కార్యదర్శులు పి. మహేష్, రజిత, సురేష్, జిల్లా సలహాదారులు జుమ్మిడి లక్ష్మణ్, తుకారం దాసు, జిల్లా కమిటీ సభ్యులు జి.వెంకటేష్, టి.సమ్మన్న, భాగ్యలక్ష్మి, గౌరీ, స్వరూపరాణి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ వర్కర్స్ నూతన యూనియన్ ఏర్పాటు

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని వివిధ గ్రామ పంచాయతీల కారోబార్‌లు మల్టీ వర్కర్స్ నూతన యూనియన్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా నేరడిగొండ గ్రామపంచాయతీకి చెందిన రాచకొండ పోశెట్టి, ఉపాధ్యక్షులుగా వాంకిడి కుంచం భోజన్న, కార్యదర్శి వడూర్ రమంచ రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి కొరికటిల్ (బి), బర్దవల్ హరిప్రసాద్, కోశాధికారి కుమారి రాజు, సలహాదారుడు జాదవ్ బలరాం, ప్రచాన కార్యదర్శులుగా లింగాట్ల సబే మోర్బాన్, బుగ్గారం గజ్జల అశోక్ వీరిని నూతన కమిటీగా నియమించుకోవడం జరిగింది.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వాంకిడి ,ప్రభాతవార్త :



వాంకిడి మండలంలోని గోయగాం గ్రామ పంచాయతీలో బుధవారం జడ్పీటిసి డాక్టర్ అజయ్‌కుమార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని కంటి సమస్యలు ఉన్న ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు హైమద్, ఉప సర్పంచ్ బబ్లు, జిపి సెక్రటరి, కంటి వెలుగు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్‌కి సన్మానం

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని ఈద్గా మసీదు కమిటి ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ సద్దాంకి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మజీద్ కమిటి సభ్యులు మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్ రెండసార్లు ఉమ్రాకి వెళ్లి వచ్చిన సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటి ప్రెసిడెంట్ జాఫర్ సాదిక్, సయ్యద్ జావీద్, మాజీ కౌన్సిలర్ నియాజ్ బాబా, మజీద్ ఇమాం సద్దాం, మజీద్ మౌజన్ ఇస్మాయిల్, సలీం, మజీద్ ముసల్లి, కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వీవోఏ కుటుంబానికి ఆర్థిక సహాయం

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండలంలోని వడ్తాల గ్రామానికి చెందిన వీవోఏ రాణి భర్త రమేష్ ఆరోగ్యం బాగాలేనందున మండల వీవోఏల సంఘం అధ్యక్షుడు కమిల రాజు ఆధ్వర్యంలో వీవోఏలు అందరూ కలిసి వీవోఏ కుటుంబానికి రూ.7000 నగదు ఆరథిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి భరోసా కల్పించారు. అధైర్య పడవద్దు అని, మేము ఉన్నామని కుటుంబానికి ధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వీవోఏల కార్యదర్శి కెర్బా, కోశాధికారి బద్దం శ్రీలత, వీవోఏలు పోశెట్టి, పెండ్యాల లత, ఫాతిమా, సునంద, రాధ, అర్జున్, మమత, దేవెంధర్, శోభ, సాయినాథ్, రామ, ముత్తవ్వ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభం కాని మొక్కజొన్న కొనుగోలు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు ప్రారంభించవాక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తదితర అన్ని మండలాల్లో మొక్కజొన్న కొనుగోలు మొదలుపెట్టినా ఇంద్రవెల్లి మార్కెట్ యార్డులో ప్రారంభించవాక పోవడంతో పండించిన పంటను బయట మార్కెట్లో తక్కువ ధరలకు అమ్ముకోవాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. రైతులు పండించిన మొక్కజొన్న వర్షానికి తడిసిన పూర్తిగా పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించడం, మరొక పక్క ఇంద్రవెల్లి మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు ప్రారంభించక పోవడంతో అనేక ఆరోపణలకు దారితీస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని మండల రైతులు కోరుతున్నారు.

# నేటి యువత జాతీయ సమగ్రత కోసం పాటుపడాలి

**-ఏఐవైఎఫ్ జిల్లా ఇన్‌చార్జి మేస్రం భాస్కర్**

**-ఘనంగా ఏఐవైఎఫ్ 64వ ఆవిర్భావ దినోత్సవం**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



నేటి యువత జాతీయ సమగ్రత కోసం పాటుపడాలని, మతతత్వ విద్వేషాలు రూపుమాపాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ఇన్‌చార్జి మేస్రం భాస్కర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏఐవైఎఫ్ 64వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ఇన్‌చార్జి మేస్రం భాస్కర్ మాట్లాడారు. విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం ఏఐవైఎఫ్ నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. నేటి పాలకులు స్వార్థ రాజకీయాల కోసం యువతను చెడు మార్గంలో పయనించేలా చూస్తున్నారని, సమాజ బాధ్యతను నేర్పకుండా సమాజ అభివృద్ధి సాధించదని వారు అన్నారు. ఈ తరుణంలోనే ఏఐవైఎఫ్ దేశ వ్యాప్తంగా పౌరులందరికీ సమాన విద్య అందించాలని, వైద్యం అందించాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే నినాదంతో ఉద్యమిస్తున్నామన్నారు. 64వ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జెండా ఆవిష్కరణలు చేసి సదస్సులు నిర్వహించనున్నామని వారు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు గెడం శివకృష్ణ, గంభీర్, మారుతి, దత్తు, ఆకాష్, సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి మడావి గణేష్ పాల్గొన్నారు.

# సమస్య సాధనకు ధర్నాలు లేని తెలంగాణను కోరుకున్నాం

**- ఐకేపీ వీఓఏల ధర్నాలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తమ న్యాయమైన సమస్యల సాధనకు ధర్నాలు చేయాల్సిన దుస్థితి తెలంగాణ ప్రజలకు ఈ కేసీఆర్ కల్పించారని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ ధ్వజమెత్తారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఐకేపీ వీఓఏల ధర్నాకు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ మాట్లాడారు. న్యాయమైన డిమాండ్లతో ముందుకు వచ్చిన వారిని నిర్లక్ష్యం చేస్తూ వారిని అవమానిస్తున్నారన్నారు. తెలంగాణ సాధన తర్వాత తమ బాధలు తీరుతాయి అనుకున్న తెలంగాణ ప్రజలకు నిరాశ ఎదురవుతుందన్నారు. న్యాయమైన వారి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడ్పాటును అందిస్తాం

**- డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్**

జైనథ్, ప్రభాతవార్త:

ప్రసిద్ధ సూర్యనారాయణ స్వామి దేవాలయం జైనథ్ గ్రామంలో బుధవారం ఆలయ కమిటీ పిలుపు మేరకు సూర్య నారాయణ స్వామి ఆలయ కోనేటి అభివృద్ధి కోసం జరిపిన భూమిపూజ కార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సాజిద్‌ఖాన్ హాజరయ్యారు. ఆలయ అభివృద్ధి కమిటీ వారికి గతంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సాజిద్‌ఖాన్ రూ.10వేల నగదును కూడా అందించారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ సభ్యురాలు గంద్రత్ సుజాత, గ్రామ సర్పంచ్ దుమాల దేవన్న, ఎంపీటీసీ సుదర్శన్, ఆలయ మాజీ చైర్మన్ పి. వెంకటరెడ్డి, మర్రి నారాయణ, కె. దేవన్న, చిలక చిన్నన్న పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



## కంటి వెలుగు శిబిరంతో ప్రజలకు మేలు


ఉట్నూర్,ప్రభాతవార్త:



కంటి వెలుగు శిబిరంతో ప్రజలకు మేలు జరుగుతుందని ఉట్నూర్ ఎంపీపీ జైవంత్ రావు ఉన్నారు. ఉట్నూర్ మండలంలోని ఘన్పూర్, గోండు గూడా గ్రామాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం ప్రారంభించారు. ప్రజల మేలు కోసమే గ్రామాలలో కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కంటి వెలుగు శిబిరాలలో కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేస్తున్నామన్నారు ఈకార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన సాకటి దశరథ్

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని కిష్టపూర్ గ్రామ బీజేపీ పోలింగ్ బూత్ అధ్యక్షుడు సోలంకి అజయ్ సోదరి వివాహానికి గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటు జిల్లా కార్యదర్శి కొల్లూరి చంద్ర శేఖర్, బోథ్ మండల అధ్యక్షులు సుభాష్, సూర్య, నేరడిగొండ మండల ప్రధాన కార్యదర్శులు సాబ్లే సంతోష్‌సింగ్, సోలంకి ప్రశాంత్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి రంజిత్, సింఫ్, ఓబీసీ మోర్చా మండల కార్యదర్శి బక్రే శేఖర్ ఉన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## వధూవరులను ఆశీర్వదించిన బాబా టైగర్ చౌహాన్

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని పులిమడుగు గ్రామంలో మోతీవాడ్ సునీల్ వారి పెండ్లికి ఉట్నూర్ మండల సోషల్ మీడియా నాయకుడు బాబా టైగర్ చౌహాన్ హాజరయ్యారు. అనంతరం వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తిగుట్ల రాజు, విటల్, సూర్యకాంత్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ యానివర్సరీ డే

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని బాలాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ యానివర్సరీ డే జరుపుకున్నారు. 2022 మార్చి నుంచి 2023 ఏప్రిల్ వరకు పిల్లలకు ఏమైనా చదువు చెప్పారో లేదో వాటిని పరీక్షించడానికి తల్లిదండ్రులను పిలిపించి యానివర్సరీ డే జరుపుకున్నారు. పిల్లలకు ఆట వస్తువులు ఇచ్చి వారికి ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. ఈకార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జక్కుల వినోద్, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు పి సునంద, అయమ్మ, పిల్లల యొక్క తల్లులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశంలో ఎమ్మెల్యే

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని కాప్రి గ్రామ నివాసి, జైనథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దంతేల రవీందర్ లక్ష్మీ కాప్రి గ్రామంలో నూతన గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే జోగురామన్న హాజరయ్యారు. ఆయన వెంట జైనథ్ జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకటరెడ్డి, ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, మాజీ ఎంపీపీ తుల్లేల చంద్రయ్య హాజరయ్యారు.

## జర్నలిస్టుల సంఘం సమస్యలను పరిష్కరించాలి

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



పట్టణంలోని వర్కింగ్ జర్నలిస్టు సంఘం సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. సమాజానికి నాలుగో స్తంభంలాంటి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో గతల పాలకులు విఫలమయ్యారన్నారు. ఈకార్యక్రమంలో జర్నలిస్టు సంఘం టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేడిపల్లి సురేష్, షేక్ మెయిజ్, జిల్లా నాయకులు రిటైర్డ్ టీచర్స్ జిల్లా అధ్యక్షులు నల్ల రత్నాకర్‌రెడ్డి, విఠల్ పాల్గొన్నారు.

# వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సింగరేణి సంస్థ చైర్మన్

మందమర్రి, ప్రభాతవార్త



బుధవారం సింగరేణి సంస్థ చైర్మన్, ఎండి ఎన్ శ్రీధర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సింగరేణి సంస్థ అన్ని ఏరియాలకు సంబంధించిన జియంలు సమీక్ష సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్, ఎండి ఎన్ శ్రీధర్ మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ కంపెనీ ఈ ఆర్థిక సంవత్సరంలో తొలి నెల అయినా ఏప్రిల్‌లో 60 లక్షల టన్నుల బొగ్గు రవాణ జరిపి గత ఏడాది ఆదే నెలలో జరిపిన రవాణాపై 5.7 శాతం వృద్ధిని నమోదు చేసింది. అలాగే బొగ్గు ఉత్పత్తిలో 4.7 శాతం వృద్ధిని ఓవర్ బర్డెన్ తొలగింపులో 12.6 శాతం వృద్ధిని సాధించింది. మే నెలలో సాధించాల్సిన లక్ష్యాలను ఏరియాలకు నిర్దేశించారు. ఏప్రిల్ నెలలో నిర్దేశించిన 55.7 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అలాగే నిర్దేశిత 55.8 లక్షల టన్నుల బొగ్గు రవాణాకుగాను 108 శాతంతో 60 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిపామని అలాగే నిర్దేశిత 410 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యాన్ని దాటి 102 శాతంతో 422 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించగలిగామని అభినందించారు. ఇదే ఒరవడితో మే నెలలో మరింత మెరుగగా పనిచేసి, నిర్దేశిత లక్ష్యాలు సాధించాలని ఆయన అన్ని ఏరియాల జియంలను, కార్మికులను కోరారు. మే నెలలో 67.58 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించాలన్నారు. ఇదే నెలలో 70లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపాలని, దీని కోసం రోజుకు కనీసం 2.26 లక్షల టన్నుల రవాణాకు సంసిద్ధం కావాలన్నారు. మే నెలలో 48.05 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని దీని కోసం రోజుకు కనీసం 15.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగించాలని నిర్దేశించారు. అన్ని ఏరియాలో కొత్త ప్రాజెక్టుల ప్రాంతానికి అవసరమైన భూసేకరణ, ఆర్అండ్ఆర్ సమస్యలపై ఏరియాలో జనరల్ మేనేజర్లు నిరంతరాయంగా స్థానిక కలెక్టర్లు, ప్రభుత్వ అధికారులు, రెవిన్యూ అధికారులతో సంప్రదింపులు జరుపుతూ ఏ పనులు కూడా పెండింగ్‌లో లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి డైరెక్టర్ ఫైనాన్, పా ఎన్.బలరాం, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎస్.డి.కె శ్రీనివాస్, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్స్ జి. వెంకటేశ్వర్ రెడ్డి, అడ్వైజర్ మైనింగ్ డి.ఎన్ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ జె. ఆల్విన్, జనరల్ మేనేజర్ కో ఆర్డినేషన్ ఎం. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్ల చేతిలో కీలు బొమ్మగా మారిన ప్రభుత్వం

పాలకుర్తి, ప్రభాతవార్త.



మిల్లర్ల చేతిలో ప్రభుత్వం కీలు బొమ్మగా మారిందని, అందుకే ధాన్యం కొనుగోళ్ల విషయంలో మిల్లర్లదే ఇష్టారాజ్యం నడుస్తుందని రామగుండం మాజీ శాసన సభ్యులు, బిజెపి నాయకులు సొమారపు సత్యనారాయణ అన్నారు. బుధవారం ఆయన తన పార్టీ శ్రేణులతో కలిసి మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఇందులో భాగంగానే పాలకుర్తి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఇటీవల కురిసిన వర్షాలకు తడిసి ముద్దయిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మిల్లర్ల ఆగడాల వల్ల తమకు నష్టం జరుగుతుందని ఆయన దృష్టికి తీసుకుపోయారు. క్వింటాల్‌కు 6, 7 కిలోల చొప్పున మిల్లర్లు కోత పెడుతున్నారని, గతంలో ఇలాంటి పరిస్థితి లేదని వారు సొమారపు సత్యనారాయణ దృష్టికి తీసుకుపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లర్ల చేతిలో ప్రభుత్వం కీలుబొమ్మగా మారిందని, ఒకప్పుడు రైతులకు న్యాయం జరిగిందని, కానీ నేడు మిల్లర్లు ముఖ్యమంత్రితో నేరుగా సంబంధాలను కొనసాగిస్తున్నారని, అందుకే మిల్లర్లను ప్రశ్నించడానికి ఎవరికి ధైర్యం చాలడం లేదని ఆయన అన్నారు. కష్టపడ్డ రైతులకు న్యాయం జరగాలని, కానీ, మిల్లర్ల దయాదాక్షిణ్యాల మీద ఆధార పడటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ధాన్యం వారం రోజుల్లో కల్లాలకు వస్తుందని తెలిసినప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులు అందుకు తగ్గట్టుగా ఎందుకు ఏర్పాట్లు చేయలేదని ఆయన ప్రశ్నించారు. పక్కా ప్రణాళికతో కల్లాలకు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసినట్లయితే నేడు రైతులు ఈ మేరకు నష్టపోయే వారు కాదని సొమారపు సత్యనారాయణ అన్నారు. ప్రభుత్వం దీనికి బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎలాంటి కోతలు లేకుండా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు అయ్యే విధంగా పాలకులు చర్యలు తీసుకోవాలని సొమారపు సత్యనారాయణను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పాలకుర్తి మండల బిజెపి అధ్యక్షులు పత్తి సంజీవ్, కిసాన్ మోర్చ నాయకులు మాదాసు రాజేశంతోపాటు పలువురు బిజెపి నాయకులు హాజరయ్యారు.

# కాంగ్రెస్ హయంలోనే అభివృద్ధి

**-డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ**

దండేపల్లి, ప్రభాతవార్త



కాంగ్రెస్ హయంలోనే అభివృద్ధి సాధ్యమని మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని నాగసముద్రం గ్రామంలో బుధవారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ కొక్కిరాల రఘుపతి రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు అందిస్తున్న సేవా కార్యక్రమాలను, కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కార దిశగా పాదయాత్ర ముందుకెళుతుందన్నారు. అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అధికారంలోకి వస్తేనే సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందుతాయని వివరించారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి వారి తోటి మాట్లాడగా ప్రస్తుత ప్రభుత్వం ఉపాధి హామీ వేతనాలు ఇవ్వడం లేదని కూలీలు తెలిపారు. కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందించి ఉపాధి హామీ పథకం ద్వారా వంద రోజుల పని కల్పిస్తూ ఉపాధి కల్పన చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని ఈ మేరకు ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గడ్డం నాగరాణి త్రిమూర్తి, స్థానిక సర్పంచ్ అనవేని ప్రేమల తిరుపతి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల దుర్గ ప్రసాద్, స్థానిక ఉపసర్పంచ్ దేవ లక్ష్మణ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పెంట రజిత,మహిళా నాయకురాలు అక్కల శకుంతల, పద్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉట్నూర్‌కు ఐదు ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు మంజూరు

ఉట్నూర్, ప్రభాతవార్త:



ప్రభుత్వం గిరిజన ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించుట భాగంలో ఐటీడీఏ ఉట్నూర్‌కు ఐదు ఆరోగ్య సంరక్షణ బృందాలను (మెడికల్ టీమ్స్) మంజూరు చేయడం జరిగింది. బుధవారం వాహనాలను ప్రాజెక్టు అధికారి జెండా ఊపి ప్రారంభించారు. ఈప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ కొమురం బాలు, అదనపు జిల్లా, వైద్య ఆరోగ్య అధికారి, ఇతర సిబ్బంది అదనపు ప్రాజెక్టు అధికారి కనక భీంరావు, వైద్యాధికారి

## కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

రామగిరి - ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్య క్రమాన్ని గ్రామ ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కల్వచర్ల సర్పంచ్ గంట పద్మ వెంకటరమణరెడ్డి కోరారు. బుధవారం గ్రామపంచాయతీ ఆ వరణలో కంటివెలుగు కార్య క్రమానికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 4నుండి 29వ తేదీవరకు గ్రామంలో కంటివెలుగుపరీక్షలు నిర్వహించబడుతాయని వీటిని 18సంవత్స రాలు పైబడిన వారందరు కంటి పరీక్షలు చేయించుకుని కంటి అద్దాలను తీసుకోవాలని కోరారు. ఈ కంటివెలుగు పరీక్షలకు వచ్చేవారు తప్పనిసరిగా ఆధార్‌కార్డుతో పాటు ఫోన్‌నంబర్ తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్‌తో పాటు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శుల సమ్మె

చందుర్తి, ప్రభాతవార్త :



తమ ఉద్యోగాలను రెగ్యూలర్ చేయాలని కోరుతూ చందుర్తి మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మె చేపట్టారు. బుధవారంతో సమ్మె ఆరవ రోజుకు చేరింది. తమను రెగ్యూలర్ చేయడంతో పాటు నాలుగు సంవత్సరాల సర్వీసును కలపాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి సందీప్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సమ్మెలో రుద్రంగి మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, చందుర్తి, రుద్రంగి మండలాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి

## ... సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం




ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :

గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు కృషిచేయాలని ఎమ్మెల్యే ఆత్రం సక్కు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ మల్లికార్జున్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రతీ మూడు నెలలకొసారి నిర్వహించే ఈ సమావేశంలో చర్చించిన అంశాలను అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి వాటి పరిష్కారానికి చొరవ చూపాలని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి గ్రామాలోలన చేపట్టిన పలు అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేలా చూడాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో చర్చకు వచ్చిన పలు అంశాలను పరిశీలిస్తే మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో అంగన్‌వాడీ కేంద్రాల్లో బియ్యం, పప్పు,పాలు సరఫరా చేయడం లేదని, అంగన్‌వాడీ టీచర్లు విధులకు హాజరు కావడం లేదని ప్రజా ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అంశాల అభివీద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయని నిధులు ఉన్నా అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. విద్యుత్‌శాఖ ఏఈ రూరల్ విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో అతన్ని సరెండర్ చేస్తున్నట్లు తీర్మాణం చేశారు. గ్రామాల్లో మురుగు కాలువలను శుభ్రం చేయడం లేదని బ్లీచింగ్ పౌడర్, స్ప్రే చల్లడం లేదని 326 మందికి శస్త్ర చికిత్స చేయాల్సి ఉందిగా గుర్తించినట్లు వైద్యశాఖ అధికారులు తెలిపారు. మిషన్ భగీరథ నీళ్ల గత పది రోజులుగా సరఫరా కావడం లేదని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మతులు చేపట్టాలని, గ్రామాల్లో నీటి ట్యాంకులను శుభ్రం చేసేలా చర్యలు తీసుకో వాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జడ్పీటిసి సభ్యుడు అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపిడీఓ శశికళ, ఎంపిఓ ప్రసాద్, మండలంలోని పలు శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# అందవెల్లి వంతెన మరమ్మతు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని అందవెల్లి పెద్దవాగు వంతెన మరమ్మతు పనులను బుధవారం సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల రాకపోకలకు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వంతెన మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు, గుత్తేదారును ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్‌ఎస్ నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

# విద్యుత్ భద్రతా వారోత్సవాలు

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :




విద్యుత్ వినియోగదారులు భద్రతలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని కాగజ్‌నగర్ డివిజనల్ ఇంజనీర్ రాజశేఖర్‌రావు అన్నారు. కాగజ్‌నగర్ డివిజన్ కార్యాలయంలో భద్రత వారోత్స వాల సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 1 నుండి 7వ తేదీ వరకు డివిజన్ వ్యాప్తంగా భద్రత వారోత్స వాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్మికులు భద్రతా సూత్రాలు పాటిస్తూ పనిచేయాలని, ఎర్త్‌రాడ్‌లు తప్పనిసరిగా వాడాలన్నారు. రైతులు పొలాల్లో కరెంటు వైర్లు తెగినప్పుడు సంబంధిత సిబ్బందికి తెలియజేయాలని అన్నారు. దండాల మీద బట్టలు ఆరవేస్తున్నప్పుడు కరెంటుకు సంబంధించిన వైర్లకు దూరంగా ఉండాలన్నారు. రైతులు వ్యవసాయ బోరుల వద్ద నాణ్యమైన విద్యుత్ వైర్లు అతుకులు లేకుండా చూసుకొని ప్రమాదాల నుండి రక్షించుకోవాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస్, ఏఈలు జగన్మోహన్, రవీందర్, కమలాకర్, సబ్ ఇంజనీర్లు శ్రీనివాస్, అఖిల్, శరత్, సిబ్బంది పాల్గొన్నారు.

# అభ్యర్థులు కష్టపడి చదవాలి

## -ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



అభ్యర్థులు కష్టపడి చదవాలని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. జిల్లా కేంద్రంలో బీసీ స్టడీ సర్కిల్ గ్రూప్-2 అభ్యర్థులకు ఉచిత పుస్తకాలను బుధవారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. అభ్యర్థుల పట్టుదల, క్రమశిక్షణ, తమపై తమకు నమ్మకంతో కష్టపడితే తప్పకుండా పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారని తెలిపారు. దీని వల్ల మీ అమ్మానాన్నల యొక్క ఆశయాలను నెరవేరుస్తారని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీడీఓ, డైరెక్టర్, సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేడిపట్ల సురేష్ షేక్ మెయిజ్‌ల అధ్యక్షతన బుధవారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇది వరకే ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించి ఇల్లు కట్టిస్తామని మాటలకే పరిమితమైందన్నారు. ఎన్ని రోజులు అవుతున్న వర్కింగ్ జర్నలిస్టులను ఏమాత్రం పట్టించుకోకుండా హామీలకే పరిమితం చేయడంపై ఈ నిరాహార దీక్ష చేస్తామని, త్వరలో ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు.

# కలెక్టరేట్ ఎదుట ఐకేపీ వీవోఏల ధర్నా

## - అడిషనల్ కలెక్టర్‌కు ఐకేపీ వీవోఏల వినతి


నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం గేటు ముందర ఐకేపీ వీవోఏలు తమ సమస్యలు పరిష్కరించాలని ఐఐటియు ఆధ్వర్యంలో బుధవారం రోజు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌక్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ, నిరసన చేపట్టారు. కలెక్టరేట్ ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఐకేపీ వీవోఏల సభ్యులు మాట్లాడుతూ గత ఇరవై ఏళ్ల నుంచి చాలీచాలనీ జీతాలతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నామని అన్నారు. తమకు ఉద్యోగ భద్రత లేదని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలన్నారు. అలాగే ఆరోగ్యభీమా, గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. అర్హులైన వారిని సీసీలుగా పదోన్నతి కల్పించాలన్నారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ రాంబాబుకు ఐకేపీ వీవోఏలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 15 రోజులుగా ఐకేపీ వీవోఏలు సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీవోఏలు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

# లింబాజి మహారాజ్ కుమార్తె వివాహంలో పాల్గొన్న మంత్రి అల్లోల దంపతులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



కైలాశ్ టెక్డీ శివాలయ శ్రీ సంత్ లిబాజీ మహారాజ్ కుమార్తె వివాహ మహోత్స వంలో రాష్ట్ర దేవాదాయశాఖ, న్యాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, మంత్రి సతీమణి విజయలక్ష్మి నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన వధూవరులకు వస్త్రాలను అందజేశారు. అనంతరం నూతన వధూవరులకు మంత్రి దంపతులు అల్లోల విజయలక్ష్మి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

లోకేశ్వరం, ప్రభాతవార్త :



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను విక్రయించేందుకు సరైన మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసిందని ఈ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి రైతులకు సూచించారు. బుధవారం లోకేశ్వరం మండలంలోనఇ మన్మద్ గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మాట్లాడుతూ రైతులను ఆర్థికంగా ముందుకు తీసుకువెళ్లేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో నిధులు వెచ్చించి రైతులను అన్నివిధాలుగా ఆదు కుంటుం దన్నారు. అనంతరం రైతు పక్షపాతి అయిన కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో భైంసా ఏఎంసి చైర్మెన్ రాజేష్‌బాబు, పీఏసిఎస్ చైర్మెన్ రత్నాకర్‌రావు, డిసిఎంఎస్ డైరెక్టర్ తూర్పాటి వెంకటేష్, బిఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపె శ్యాం సుందర్, ఎంపిపి లలిత భోజన్న, నాయకఉలు మెండె శ్రీధర్, చిన్నారావు, గంగయ్య, సుధీర్‌రెడ్డి, ప్రశాంత్ రమేష్, స్థానిక సర్పంచ్ శేఖర్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ కోయవాగు గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం తెలంగాణ భవన, ఇతర కార్మిక సంక్షేమ బోర్డు ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గుర్తింపు కార్డులు ఉన్న కార్మికులకు వైద్యురాలు సౌమ్య, సిఎస్‌సి హెల్త్ కేర్ జిల్లా కన్వీనర్ రాజు బృందం ఆధ్వర్యంలో వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు మహబూబ్‌ఖాన్, భవన నిర్మాణ కార్మికులు ధర్మయ్య, మధు, ఇబ్రహిం, గౌస్‌బాబాబ, దార బాపు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.